# ఘన వ్యర్థ పదార్థాల (చెత్త) నిర్వహణ– కొత్త కండ్రిగ గ్రామ పంచాయతీ, తొట్టంబేడు మండలం, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

## ఒక కేస్ స్టడీ

గ్రామీణ ప్రాంతాల పరిశుభ్రతకు, ప్రజల ఆరోగ్యాన్ని వ్యాధుల బారిన పడకుండా రక్షించడానికి ప్లాస్టిక్ వ్యర్థాల ద్వారా పర్యావరణానికి విఘాతము కలగకుండా పరిరక్షించాలనే సంకల్పంతో ఘన వ్యర్థాల నిర్వహణ (Solid Waste Management) కార్యక్రమమును పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధిశాఖ, ఆంధ్రప్రదేశ్ వారు రాయలసీమ జోన్ లో పైలట్ ప్రాజెక్ట్ క్రింద విస్తరణ శిక్షణా కేంద్రము (పం.రా & గ్రా.అ), శ్రీకాళహస్తి పరిధిలో రెండు గ్రామ పంచాయతీలను ఎంపిక చేసే బాధ్యతను విస్తరణ శిక్షణా కేంద్రము అధికారులకు అప్పజెప్పడము జరిగినది. అదే విధముగా ఈ ఘనవ్యర్థాల నిర్వహణ కార్యక్రమానికి సాంకేతిక సహాయము ఇచ్చేందుకు సంఘమిత్ర రిసెర్చ్మరియు ట్రైనింగ్ కన్సెల్టెన్సి, హైదరాబాద్ వారుకూడా భాగస్వాములయ్యారు. ముఖ్యంగా చాలా గ్రామ పంచాయతీ లను పరిశీలించడం జరిగిన తర్వాత ఏ గ్రామాలలో ఐతే చెత్త వ్యర్థాలు అధికంగా వస్తున్నాయో గమనించి ఆ గ్రామాలలో పరిశీలించిన దరిమిలా విస్తరణ శిక్షణా కేంద్రము పరిధిలోచిత్తూరు జిల్లా, తొట్టంబేడు మండలానికి చెందిన రెండు గ్రామ పంచాయతీలను సంబంధిత గ్రామ సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శులకు ఈ కార్యక్రమము గురించి తెలియపరిచి ఎంపిక చేయడము జరిగినది. ఇందులో కొత్తకండ్రిగ గ్రామము ఒకటి. ఎంపిక చేసే క్రమములో గ్రామం లో ప్రజా ప్రతినిధులను, గ్రామైక్య సంఘాల మహిళలను, గ్రామ పెద్దలను, విద్యావంతులను,యువత, ఉపాధ్యాయుల అభిప్రాయాలను కూడా తీసుకోవడము జరిగినది. ఈ గ్రామము శ్రీకాళహస్తి మునిసిపాలిటీకి దగ్గరలో ఉండుట వలన ప్లాస్టిక్ కవర్ల వాడక వినియోగము ఎక్కువగా కనిపించినది. ప్రజలు చెత్తను రోడ్ల పైన ఎక్కడ బడితే అక్కడ వేస్తుండుట వలన గ్రామము చాలా అపరిశుభ్రముగా కనిపించినది. గత రెండు సంవత్సరాలుగా గ్రామంలో వచ్చిన వ్యాదుల వివరాలను కూడా క్రింది విధముగా గమనించడము జరిగినది.

2013–14––– వైరల్ ఫీవర్,చికన్ గునియ–483 కేసులు

చికెన్ పాక్స్–10 కేసులు

ఫైలేరియ కేసులు–6

జి.ఇ–21

## కొత్త కండ్రిగ గ్రామంలో ప్రారంభ దశలో పారిశుద్య పరిస్థితి



## లక్ష్యములు

- గ్రామాలలో సుస్థిర ఘన వ్యర్థ పదార్ధముల నిర్వహణ విధానాన్ని నెలకొల్పడం
- గ్రామ పరిసరాలను, వాతావరణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉండేలా చేసి తద్వారా ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా చేసి పర్యావరణ పరిరక్షణ చేయడం
- చెత్త నుండి వచ్చే ఎరువును,రీసైక్లింగ్‌మెటీరియల్ ను అమ్మడం,తద్వారా ఆదాయం పొందడం.
- స్థానిక సంస్థల నిర్వహణ సామర్ధ్యాలను పెంపొందించడం.
- ప్రజలలో ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని తగ్గించడము.

**కంపోస్ట్ పార్క్ స్థల పరిశీలన:-** డంపింగ్ పార్క్ స్థల పరిశీలన కొరకు సర్పంచ్,పంచాయితి కార్యదర్శి చూపించిన స్థలమును విస్తరణ శిక్షణా కేంద్రము వారితో బాటు మరియు సంఘమిత్ర రీసర్చ్ ట్రైనింగ్ అండ్ కన్సల్టెన్సీ వారు వచ్చి స్థలము ఎంపిక జరిపించడము జరిగినది. రోడ్డు ప్రక్కనే , అన్ని హేబిటేషన్‌లకు దగ్గరగా స్థలము ఉండుట వలన చెత్త రవాణా చేయుటకు అనువైన ప్రదేశముగా భావించి ఈ స్థలమును కంపోస్ట్ పార్క్‌గా నిర్ధారించడము జరిగినది.



**గ్రామ పంచాయితి ప్రతిపాదనలు:-** స్థలమును పరిశీలన చేసిన వెంటనే కొత్త కండ్రిగ గ్రామ పంచాయతీలో ఎన్ని హాబిటీషన్లు ఉన్నవి, వార్డులెన్ని, కుటుంబాలు, మొత్తము జనాభా, మరుగుదొడ్ల

వసతి వివరాలు, కంపోస్ట్ పార్క్ స్థలము పరిమాణము (రోజుకు వచ్చే చెత్త పరిమాణాన్ని బట్టి) ఎంత ఉండాలో అంచనా చేయడము జరిగినది. గ్రామ పంచాయతీ ఇచ్చిన ప్రతిపాదనను మండల పరిషత్

అభివృద్ధి అధికారి గారు, విస్తరణాధికారి (పం.రా & గ్రా.ఆ) గారు, సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శి ఆమోదించడము జరిగినది.

- హాబిటేషన్లు: 1. గుండేలు గుంట 2. గుండేలు గుంట ఎస్.టి కాలని 3. ఎగువ ఇల్లు 4. కొత్త కండ్రిగ
- జనాభా: 1799
- కుటుంబాల సంఖ్య: 420
- మరుగు దొడ్ల వాడుతున్న వారి సంఖ్య: 129

**కొత్తగా ఎంపికయిన పంచాయితి కార్యదర్శులచే ఇంటింటి సందర్శన:** కొత్త కండ్రిగ గ్రామ పంచాయతీలో పంచాయతీతో పాటు 3 హాబిటేషన్ లు కూడా ఉన్నాయి. ఇ.టి.సి. నందు ఫౌండేషను శిక్షణలో భాగంగా పంచాయతీ కార్యదర్శులు ప్రతి ఇంటికి వెళ్ళి (వలసలు వెళ్ళే

కుటుంబాలు, ఉద్యోగరీత్యా బయట ఉండే కుటుంబాలు మినహాయించి) ఇంటిని నమోదు చేసుకొని గణాంక పద్దతిలో కుటుంబాలను లెక్కించడము జరిగినది. అదేవిధముగా గ్రామ పంచాయతీలో ఎన్ని కుటుంబాలు వార్తా పత్రికలు తెప్పించుకుంటున్నారు, పాత వార్తా పత్రికలు నెలకు ఎన్ని కిలోలు వస్తున్నాయి? ఎవరికి

అమ్ముతున్నారు ? వాటి ధరెంత ? అలాగే ప్లాస్టిక్ వ్యర్థాలను ఊళ్ళోకి వచ్చి కొనే వారెవరు ? ఏమిచ్చి ప్లాస్టిక్‌ను తీసుకుంటున్నారు ? అదే విధంగా ఇనుప వస్తువులు ఎవరికి అమ్ముతున్నారు ఇలా అనేక విషయాల పై సమగ్రంగా సంబంధిత వ్యక్తులతో మాట్లాడడం జరినది. ఇలా ఇంటింటి సందర్శన చేస్తున్నప్పుడు గ్రామ పంచాయతీలో చాలా మంది ఈ ఘన వ్యర్ధ పదార్థాల నిర్వహణ కార్యక్రమము పై అనుకూలంగా స్పందించడము జరిగినది. చాలా తక్కువ మంది మాత్రము భిన్నంగా మాట్లాడడము జరిగినది. ఏ విధంగాంనటే! ఇలాంటి కార్యక్రమాల బదులుగా వేరే అభివృద్ధికార్యక్రమములు నిర్వహిస్తే బాగుంటుందని, చెత్త బుట్టలను చెత్త కొరకు కాకుండా ఇతర పనులకు ఉపయోగించడము జరుగుతుందని ప్రత్యక్షంగా వారితోనే అన్న సందర్భాలున్నవి. కొంతమంది గ్రామస్తులు ఇలా అనడంలో కూడా ఓ అంతరార్థం ఉంది. ఇంతవరకు వారి చుట్టుప్రక్కల ఏ గ్రామంలో నిర్వహించని ఇటువంటి కార్యక్ర

మం విజయవంతం అవ్వదనే ఉద్దేశ్యంతో వారు అలా అని ఉంటారు.

కార్యదర్శులు చెత్త నిర్వహణ గురించి తడి, పొడిచెత్త గురించి,పంచాయతి పాత్రగురించి చెప్పినపుడు ముఖ్యంగా ఆడవాళ్ళు మాత్రం ఈ కార్యక్రమమునకు పూర్తి సహకారాన్ని అందిస్తామ్తన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను తగుల బెట్టడము వలన క్యాన్సర్, శ్వాసకోశ వ్యాధులొస్తాయనే విషయము సగానికి పైగా ఎవరికి తెలియదు. కొంత మంది స్త్రీలు ఐతే వంట చేయడానికి పొయ్యి వెలిగించాలంటే ప్లాస్టిక్

వ్యర్థాలు ఉపయోగిస్తున్నారంటే ప్లాస్టిక్ వ్యర్థాల పై అవగాహన వీళ్ళలో కొరవడినదని చెప్పవచ్చు.ి.

## గ్రామసభ

కొత్తకండ్రిగ గ్రామ పంచాయతీలో 27/02/2015 న జరిగిన గ్రామసభలో ఘనవ్యర్థాల నిర్వహణ అవగాహన కార్యక్రమాన్ని ముఖ్యమైన మరియు ప్రధానమైన అజండాగా పేర్కొనడము జరిగినది. ఈ

గ్రామసభ కార్యక్రమానికి విస్తరణ శిక్షణా కేంద్రము, శ్రీకాళహస్తి ఫాకల్టీ, మండల పరిషత్ కార్యాలయము మరియు వెలుగు సిబ్బంది వారు అదే విధముగా వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనడము జరిగినది. ఘనవ్యర్థాల నిర్వహణ కార్యక్రమము విజయ వంతంగా సాగాలంటే

ముఖ్యంగా మహిళలు ఇందులో బాగస్వాములు కావల్సి ఉంటుందని, ఇంటిని చూసి ఇల్లాలిని చూడాలనే సామెతను ప్రస్తావిస్తూ ఘన వ్యర్థాల నిర్వహణ కార్యక్రమము పై అవగాహన కల్గించినట్లయితే స్త్రీలు ఇందులో ముఖ్య భూమికను పోషిస్తారని పై అధికారులు తెలియపర్చారు. ముఖ్యంగా పారిశుధ్యం

మెరుగు పర్చుకోవటం బహిరంగ మలవిసర్జన నిర్మూలించడం కూడా ఈ కార్యక్రమంలో భాగమని తెలియచెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి తడి (పచ్చ), పొడి (ఎరుపు) చెత్త బుట్టలను

ఇవ్వడము జరుగుతుందని అందులో క్రింది పేర్కొన్న వ్యర్థాలు (తడి, పొడి) గురించి చెప్పడము జరిగినది.




## చెత్తలోని రకాలు:

కుళ్ళిపోయే స్వభావం గల చెత్తను తడిచెత్త అంటారు. కుళ్ళని స్వభావం గల చెత్తను పొడి చెత్త అంటారు. కుళ్ళి పోయే చెత్తను ఆకుపచ్చ డస్ట్‌బిన్ లో కుళ్ళని చెత్తను ఎరుపు డస్ట్‌బిన్ లో వేర్వేరుగా భద్రపరచి ప్రతిరోజు వచ్చే గ్రీన్ అంబాసిడర్ కు అందించాలి.

| తడి చెత్త రకములు<br>(కుళ్ళిపోయే స్వభావము కలవి) | పొడిచెత్త రకములు<br>(కుళ్ళని స్వభావము కలవి) |
|---|---|
| •పశువుల పేడ<br>•మిగిలిన అన్నం కూరలు<br>•మిగిలిపోయిన మాంస పదార్థాలు (కోడి, మేక, చేపలు)<br>•అన్నం తిన్న తరువాత మిగిలిన వ్యర్థాలు<br>•పువ్వులు, కొబ్బరి పీచులు | •చిత్తు కాగితములు<br>•ప్లాస్టిక్ సంచులు, కవర్లు<br>•గాజు సీసాలు<br>•పనికిరాని గుడ్డముక్కలు<br>•చెప్పులు, బ్యాగులు |

| | |
|---|---|
| •కూరగాయల తొక్కలు<br>•పనికిరాని చీపుర్లు, కాచిన టీ, కాఫీ పొడి,<br>•వంటగదిలో ఉత్పత్తి అయ్యే వ్యర్థ పదార్థములు<br>•పెరటి నుండి మరియు పంట నుంచి వచ్చే ఆకులు, మొక్కలు<br>•పండ్ల తొక్కలు<br>•పచ్చగడ్డి, ఎండు గడ్డి<br>•అన్నిరకముల చనిపోయిన చిన్న కీటకములు, పురుగులు | •వాటర్, కూల్‌డ్రింక్స్ బాటిల్స్<br>•సబ్బు, షాంపూ, గుట్కా, బిస్కెట్, పాలకవర్లు<br>•పాడైన బ్యాటరీలు ఎలక్ట్రికల్ వస్తువులు<br>•పనికిరాని నోటు పుస్తకములు<br>•అట్టలు, అట్టపెట్టేలు, థర్మాకోల్ వస్తువులు<br>•బల్బులు, ట్యూబులు, ట్యాబ్లెట్ కవర్లు<br>•టూత్‌పేస్ట్, పౌడర్, ఆయిల్ డబ్బాలు<br>•ఇనుప, స్టీలు వస్తువులు<br>•కోడిగుడ్డు పెంకులు, పెంట్రుకలు, ఎముకలు<br>•అన్ని రకములు ప్లాస్టిక్ వ్యర్థ పదార్థములు |

ఈ విధంగా వేరు చేసిన తడి చెత్తను వానపాముల సహాయంతో ఎరువు తయారీ చేయడము జరుగుతుంది

- గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా కంపోస్ట్ పార్క్ వద్ద వేరు చేసి భద్ర పరచడము జరుగుతుంది. ప్లాస్టిక్ వ్యర్థాల వినియోగము క్రమేపీ తగ్గించాలని తెలియ పరిచారు.
- బహిరంగ మల విసర్జనకు సంబంధించి మరుగుదొడ్ల నిర్మాణము గురించి మరియు ఇంటింటికి మంచినీటి సరఫరా చేయగలిగితే బహిరంగ మల విసర్జన తగ్గుతుందని గ్రామస్థులు తెలియ పరిచారు.
- కొత్తకండ్రిక గ్రామ పంచాయతీ కి పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి కమీషనర్ వారు రాజీవ్ గాంధీ పంచాయత్ సశక్తికరన్ నిధుల నుండి రూ.75,000/- మొదటి విడత గా ఇవ్వడము జరుగుతుందని. అదే విధముగా కొత్త కండ్రిగ గ్రామ పంచాయతీకి ఉపాధి హామి నిధులతో టై-అప్ చేయడము జరుగుతుందని తెలియ పరిచారు.
- ఈ కార్యక్రమము గ్రామంలో చేపట్టడానికి గ్రామ సభ ఆమోదం తెలిపింది

**ఇంటింటి సర్వే:-** కొత్తకండ్రిగ గ్రామ సభలో కంపోస్ట్ పార్క్‌నిర్మాణానికి అందరూ అంగీకారం తెల్పడంతో ఇంటింటి సర్వే ను మొదలు పెట్టడం జరిగినది. ఇందులో భాగంగా చెత్త పరిమాణాన్ని బట్టి క్రింద వర్గాల వారీగా వర్గీకరించడము జరిగినది.

| కేటగిరి | వివరణ | ఇండ్ల సంఖ్య | చెత్త బుట్టలు |
|---|---|---|---|
| A | 20 కిలోలు పైబడి పశువుల పేడ,సంబంధిత సేంద్రియ వ్యర్ధాలు వుండి సొంత దిబ్బలలో వేసుకొనే వారు | 6 | ఎరువు |
| B | ఇంటి చుట్టు ప్రహరీ గోడ కలిగి,సేంద్రియ వ్యర్ధాలను సొంతంగా ఎరువు చేసుకొనేవారు | 1 | ఎరువు |
| C | చిన్న కుటుంబాలు | 313 | ఎరువు మరియు పచ్చ |
| D | అంగళ్ళు,టీ–టిఫిన్ సెంటర్ళు,గుడి | 11 | ఎరువు మరియు పచ్చ |
| E | స్కూల్,అంగన్వాడి,పంచాయతి ఆఫీస్ | 4 | ఎరువు మరియు పచ్చ |

పై విధంగా కుటుంబాలను, సంస్థలను,ప్రైవేటు దుకాణాలను వర్గీకరించడము జరిగినది. ఇంటింటి సర్వేలో భాగంగానే ఈ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను తెలియ పరచడము జరిగినది.

## మహిళా సంఘాలకు అవగాహన కార్యక్రమం:-

గ్రామ పంచాయతీలో గ్రామ సమాఖ్య సమావేశమును 10.03.2015న గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణములో నిర్వహించడము జరిగినది. ఈ కార్యక్రమానికి గ్రామైక్య సంఘ లీడరుతో బాటు ప్రతి గ్రూపు లీడర్స్ కూడా పాల్గొనడము జరిగినది. ఈ వి.ఓ సమావేశమునకు విస్తరణకేంద్రము, శ్రీకాళహస్తి ఫాకల్టీ, సంఘమిత్ర క్షేత్రస్థాయి పరిశీలకులు పాల్గొనడము జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ప్రస్తావించిన విషయాలు.

- వ్యక్తిగత పరిశుభ్రత
- తదనుగుణంగా ఇంటి ఆవరణలో చెత్త లేకుండా చేయడము.
- పంచాయతీ వారు ఇచ్చే తడి(పచ్చ) పొడి(ఎరువు) చెత్త బుట్టలలో పైన పేర్కొన్న విధముగా చెత్తను వేరు చేసి బుట్టలలో వేయడము.
- ఉదయాన్నే వచ్చే గ్రీన్ అంబాసడర్ గా వ్యవహరిస్తున్న, రిక్షా నడిపే వ్యక్తి "ఈల" వేసిన వెంటనే రిక్షా ట్రాలీ లో తడి పొడి వేరుగా ఉండే వాటిలో చెత్తలను వేయడము
- గ్రామీణ ప్రాంతాలలో పరిశుభ్రతకు ముఖ్య ఆటంకమైన బహిరంగ మల విసర్జన నిర్మూలన, ప్రతి కుటుంబానికి మరుగుదొడ్ల సౌకర్యం వుండేటట్లు చేయడము.

- ఈ అపరిశుభ్రత వలన అనారోగ్యము తద్వారా వేతనము ద్వారావచ్చే పని దినాలు కోల్పోవడము. ఈ పరిణామం పిల్లల చదువులపై ప్రత్యక్షంగా, పరోక్షంగా విపరీతమైన ప్రభావం చూపుతుంది. ఫలితంగా పిల్లల్ని బడి మాన్పించడము, బాల్య వివాహాలను ప్రోత్సహించడము జరుగుతుంది.




## పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమము:-

ఘన వ్యర్థాల నిర్వహణ అవగాహన కార్యక్రమాన్ని 10.03.2015న మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, కొత్తకండ్రిగ యందు మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, గుండేలుగుంట యందు విస్తరణకేంద్రము, శ్రీకాళహస్తి వారిచే జరిగినది. ఇందులో ముఖ్యాంశాలు:

- మహాత్మా గాంధీ గారి స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రారంభించిన స్వచ్ఛ భారత్ కార్యక్రమము గురించి వివరించడము జరిగినది

- ముఖ్యంగా పాఠశాలలలో చదివే పిల్లలకు తడి, పొడి చెత్తలకు సంబంధించి ప్రత్యక్షంగా వాళ్ళకు చెత్తలను వేరు చేసే ప్రక్రియలను చూపుతూ వాళ్ళ నుండే సమాధానాలు వచ్చే విధముగా పిల్లలను ప్రేరేపించి తెలియపర్చడము జరిగినది.

- ప్రతి విద్యార్థి, విద్యార్థిని తమ ఇంటిలో తడి, పొడి చెత్తలను వేరే చేసి గ్రీన్ అంబాసడర్ కు ఇవ్వాలని ముఖ్యముగా ఇంట్లో ఉన్న తల్లికి అదేవిధముగా ఇతర కుటుంబ సభ్యులకు కూడా తెలియ పరచాలని సూచించారు.



## పబ్లిసిటి–ఐ.ఇ.సి కార్యక్రమాలు:-

- ఘన వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాన్ని ప్రజలలోకి తీసుకొని పోవటానికి కరపత్రాల ద్వారా గ్రామసభ, వి.ఓ. సమావేశము, పాఠశాలలలో అవగాహనా కార్యక్రమాలు జరిగినవి.

- విస్తరణా శిక్షణా కేంద్రమునకు లో శిక్షణ పొందటానికి వచ్చిన పంచాయతీ కార్యదర్శులచే ఇంటింటికి వెళ్ళి తడి, పొడి చెత్తలను వేరు చేసే విధానము, ఇంటి పరిసరాలు శుభ్రంగా వుంచుకోవాలని ఫలితంగా రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటూ మంచి జీవన విధానాన్ని భవిష్యత్ తరాల వారికి వారసత్వంగా ఇవ్వాలని ప్రతి ఒక కుటుంబానికి వెళ్ళి తెలియ పర్చడము జరిగినది.

- పాఠశాలలు, అంగన్ వాడీకేంద్రాలు, పంచాయతీకార్యాలయాలలో ఘనవ్యర్థపదార్థముల నిర్వహణ కార్యక్రమమునకు సంబంధిన వాల్‌పోస్టర్లు ఇవ్వడము జరిగినది.

- తడి, పొడి చెత్తకు సంబంధించిన ప్రత్యేకమైన పాంప్లెట లను ప్రతి ఇంటికి ఇవ్వడము జరిగినది.

- గ్రామంలో గోడల మీద వ్రాతల ద్వారాప్రచారం కల్పించడమైనది

- ఈనాడు, సాక్షి, ఆంధ్రజ్యోతి దినపత్రికలలో ఘనవ్యర్థాల నిర్వహణకు సంబంధించిన కథనాలు ప్రచురించడము జరిగినది.

కరపత్రము




## చెత్త బుట్టలు మరియు ట్రైసైకిల్స్ సమకూర్పు:-

కొత్తకండ్రిగ గ్రామపంచాయతీకి గ్రామీణ నీటి సరఫరా–పారిశుద్ధ్య శాఖ వారు 500 చెత్త డబ్బాలు మరియు 2 మూడు చక్రాల బండ్లు ఇవ్వడము జరిగినది. ప్రస్తుతము కార్యక్రమంలో వీటిని వాడటము జరుగుతుంది.

- మొదటి విడత క్రింద కొత్త కండ్రిగ, గుండెలకుంట, గుండెలకుంట ఎస్.టి.కాలనీ లకు చెత్త డబ్బాలు పంపిణీ చేయడము జరిగినది.

- ప్రతి ఇంటికి తడి(పచ్చ) పొడి(ఎరుపు)రెండు చెత్త బుట్టలు ఇవ్వడము జరిగినది.కిరాణా దుకాణాలు, టీ స్టాల్స్, టిఫెన్ సెంటర్లు, పంచాయతీ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్ వాడీ కేంద్రాలకు కూడా చెత్త డబ్బాలు పంపిణీ చేయడము జరిగినది.




## గ్రీన్ అంబాసిడర్ల ఎంపిక:

కొత్త కండ్రిగ గ్రామ పంచాయతీకి చెందిన ఇద్దరు వ్యక్తులను సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శి కలిసి ఎంపిక చేయడము జరిగినది. అదే విధముగా చాలా సంవత్సరాలు వారు పని చేయవలసి ఉంటుంది. కాబట్టి ఓపికతో పని చేయ గలిగే వ్యక్తులను గ్రీన్ అంబాసిడర్‌లుగా ఎంపిక చేయడము జరిగినది. ఈ ఇద్దరు సైకిల్ రిక్షాలను నడుప గలిగే వాళ్ళు.

## చెత్త సేకరణ–వర్మి షెడ్ల నిర్మాణం







వర్మీ కంపోస్ట్ షెడ్ మరియు గుంతల నిర్మాణం చేపట్టే ముందే చెత్త సీకరణ చేపట్టాలని, ప్రజలకు కొంత అలవాటు అవుతుందని గ్రామ పంచాయితి భావించింది.

- గ్రీన్ అంబాసిడర్స్ ఉదయాన్నే 06.30 గంటలకు రిక్షాలను చెత్త సేకరణ కొరకు వీధులల్లో విధిగా ఉంచాలి.
- ఉదయము 09.00 గంటలకు అల్పాహారము.
- ఉదయము 10.00 గంటలకు సెగ్రిగేషన్ చేయవలసి ఉంటుంది.
- చెత్త సేకరణ కు ముందు చాలా అవగాహనా కార్యక్రమాలు చేసినప్పటికి కొద్ది మంది (కొన్ని కుటుంబాలు) ఒక చెత్త డబ్బాలోనే తడి/పొడి చెత్తలను పేయడము జరుగు తున్నది.
- ప్రతి రోజు వరుసగా 7 రోజులు గ్రీన్ అంబాసిడర్ తో బాటు సంఘమిత్ర క్షేత్ర పర్యవేక్షకుడు కూడా వెళ్ళీ మరలా కుటుంబాలకు తడి/పొడి చెత్తలను పేరు చేయు విధానము, తడి చెత్త క్రింద ఏ వ్యర్థాలు వస్తాయో ఇంటింటికి వెళ్ళి తెలియ పరచడము జరిగినది.
- పంచాయతీలో సుమారుగా 10 కుటుంబాలు వరకు తడి చెత్త ఇవ్వడము లేదు. ఎందుకంటే వీరికి పశువులు, వ్యవసాయ భూములు ఉండుట వలన వీటిని పెంటదిబ్బలలో పేస్తున్నారు.

- చాలా మంది వ్యవసాయ భూములున్నప్పటికి వంట గది నుంది వచ్చే వ్యర్థాలు ఇస్తున్నారు.

- చివరిగా ప్రతి కుటుంబం గ్రామ పంచాయతీ పరిశుభ్రంగా ఉంచుదామనే ధృక్పధముతో చెత్తను పద్దతి ప్రకారం ఇస్తున్నారు.

- షెడ్ నిర్మాణము జరుగుతున్న సమయంలో ఒకటి రెండు కుటుంబాలు సర్పంచ్ కు వ్యతిరేకంగా షెడ్ నిర్మాణము జరుగ కూడదనే తెలియ చెప్పారు. ఎందుకంటే ఈ గ్రామానికి సంబంధించిన స్మశాన వాటికలో షెడ్ నిర్మాణము జరుగ కూడదని వేరే స్థలములో షెడ్ నిర్మిస్తే ఎటువంటి అభ్యంతరము లేదని సర్పంచ్‌కు మేమే సహకరిస్తామని తెలియ పరిచారు.

- మరొక విషయము ఏమిటంటే స్థలము పరిశీలన జరుగు సమయములో గాని, గ్రామ సభ నిర్వహిస్తున్న సమయంలో గాని తుదిగా స్థల నిర్ధారణ చేసి రూ.1910/- ఖర్చు చేసి మట్టిని వేసి చదును చేయునపుడు గాని అభ్యంతరము వ్యక్తము చేయలేదు.

- ప్రస్తుతము కొత్తకండ్రిగ హాబిటేషన్ అయినటువంటి గుండేలగుంట ఎస్.టి.కాలనీలోని స్థలమును కాంపోస్ట్ షెడ్ నిర్మాణానికి గ్రామ సభలో తీర్మాణము చేయడము జరిగినది. 27.04.2015 నుండి షెడ్ నిర్మాణము, 30.04.2015, 01.05.2015న పిట్స్ నిర్మాణము జరిగినది.

- 30 రోజులలో సేకరించిన చెత్తలో క్రింద తెలిపిన శాతములలో తడి, పొడి వ్యర్దాలు వచ్చినవి.

| **సేకరించిన తడి, పొడివ్యర్థాల రకాలు** | **శాతం** |
|---|---|
| బయో డిగ్రేడబుల్ పదార్థాలు | 45% |
| ప్లాస్టిక్ | 22% |
| పేపర్‌లు,అట్టముక్కలు | 7% |
| గాజు | 3% |
| ఇసుక–డెబ్రిస్ | 8% |
| మెటల్ | 1.5% |
| బట్టలు,చెప్పులు | 2% |
| రేపర్స్.శాచెట్స్, | 5% |
| ఇతరములు | 6.5% |

- మొత్తము తడి చెత్తను వర్మి కంపోస్ట్ తయారీకి ఉపయోగించడము జరుగుతుంది.
- పొడి చెత్త నుండి ఎక్కువ తిరిగి వినియోగానికి ఉపయోగ పడని పదార్ధాలు వస్తున్నాయి. (40 మైక్రోన్స్ కంటే తక్కువ మందము కల్గినవి) వీటిని పెద్ద పెద్ద సంచులలో వేసి ప్యాక్ చేయడము జరుగుతుంది. తదుపరి ఈ చెత్తను ల్యాండ్ ఫిల్ చేయడము జరుగుతుంది.



## వర్మీ కంపోస్ట్ తయారుచేయు ప్రక్రియ:

ఈ ప్రక్రియ క్రింది తెల్పిన పొరల ద్వారా తయారు చేయాలి.

- అడుగు భాగంలో తడిగా ఉండేటట్లు చెయ్యాలి.
- 4 ఇంచుల మందము కలిగిన క్రుళ్ళిన చెరకు ఆకు వేయడము జరిగినది.



6 ఇంచుల మందము వరకు కృళ్ళిన ఆవుపేడ పేయడము జరిగినది.



15 కిలోల వానపాములు విడిచి పెట్టడము జరిగినది.



వానపాములు వదిలిన తర్వాత వాటి పై 2 ఇంచుల మందము పేడను పెయ్యడము జరిగినది.



ఇప్పుడు తడి, చెత్త (వంటింటి వ్యర్థాలు, ఆకులు, గడ్డి, పువ్వులు) పెయ్యడము జరిగినది.



- చిక్కని పేడ నీళ్ళతో చల్లడము జరిగినది.
- వెంటనే జనపనార సంచులు వేసితిమి. (ఫోటో)
- ప్రతిరోజు ఉదయాన్నే వీటిని చల్లడము జరుగుతుంది. (ఫోటో)

## రీసైక్లబుల్ మెటీరియల్ అమ్మకము:-

- ఇంతవరకు సేకరించిన ప్లాస్టిక్, గాజు, పేపర్ వ్యర్థాలను రూ. 250/- కు మార్కెట్ లో అమ్మి పంచాయతీ నిధులకు జమ చేయడము జరిగినది.

**మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పధకముతో అనుసంధానము:-** ఘన వ్యర్థాల నిర్వహణ ప్రాజెక్ట్ నకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానము చేయడము జరిగినది. ఫలితంగా కొత్తకండ్రిగ గ్రామ పంచాయతీలో చెత్త సేకరణ, కంపోస్ట్ పార్క్ దగ్గర తడి, పొడి చెత్తలను వేరు చేసే బాధ్యతను, ఇతర అవసరాల నిమిత్తం (స్వీపర్స్) ఉపాధి హామీ కూలీల సేవలను 720 పని దినాలు వాడుకునే అవకాశము కల్పించబడినది.

**అనుభవ పాఠాలు:-**

- ప్రారంభదశలో అవగాహనా కార్యక్రమములు, పబ్లిసిటి చాలా అవసరము.
- అన్ని స్థాయిలలోను ప్రజలు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యము
- కంపోస్ట్ పార్క్ స్థల ఎంపికలో తగిన జాగ్రత్త తీసుకోవడము.

- ఇతర ప్రభుత్వ కార్యక్రమాలతో తప్పని సరి అనుసంధానము
- కంపోస్ట్ పార్క్ లో పని చేసే సిబ్బందికి, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు విజయవంతమైన మోడల్ ను సందర్శింప చేయడము చాలా అవసరము.
- మహిళలు, పిల్లలకు ఎక్కువ అవగాహన కల్పించడము.
- గ్రామములో ప్లాస్టిక్ వాడకము తగ్గించడము పై అవగాహన
- సేంద్రీయ ఎరువుల వాడకము గురించి ప్రజలలో అవగాహన కల్పించడము.
- ప్రారంభదశలో అధికారుల నిరంతర సహకారము, చేయూత అవసరము.

* * * * *

# ఘన వ్యర్ధ పదార్ధాల (చెత్త) నిర్వహణ

## కొత్త కండ్రిగ గ్రామపంచాయతీ,
## తొట్టంబేడు మండలం,
## చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

**ఒక కేస్ స్టడీ**




**విస్తరణ శిక్షణా కేంద్రము**

**పంచాయతీరాజ్ మరియు గ్రామీణాబివృద్ధిశాఖ**

**శ్రీకాళహస్తి : చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్**